శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## త్వరలో భారీ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



**పొదలకూరు జనవరి 8 ప్రభాతవార్త** విజయవాడ నడిబొడ్డులో స్వరాజ్ మైదానంలో భారీ అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కున్నారు. సోమవారం పొదలకూరుపట్టణంలోని అంబేద్కర్ భవనం వద్ద ఉండే అంబేద్కర్ విగ్రహానికి మంత్రి కాకాణి పుష్పమాల సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విజయవాడ నడిబొడ్డున 404 కోట్ల రూపాయాలతో నేర్మించిన 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 19 న సిఎం జగన్ ఆవిష్కరిస్తారని ప్రకటించారు. ఈనేపద్యంలో రాష్ట్ర మంతా పండుగ వాతావరణంలో అంబేద్కర్‌కి ఘన నివాళులర్పించేలా జన్‌భగీదర్ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ లక్ష్యసాధన దిశగా అడుగులు వేస్తు ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు 50 శాతం పదవులు కేటాయించి వారికి సముచిత గౌరవం కల్పించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆయన వ్యాఖ్యానించారు. అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, కాకాణి అభిమానులు భారీగా పాల్గోన్నారు.

## వన్‌స్టాప్ సెంటర్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు




**నెల్లూరు టౌన్, జనవరి 8, ప్రభాతవార్త** జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి ఆధ్వర్యంలో సోమవారం వన్ స్టాప్ సెంటర్(సఖి) నందు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జడ్జి వాణి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో మహిళలపై అత్యాచారంతో గురి అయిన వారికి వైద్య న్యాయ మానసికమైన వారికి కౌన్సెలింగ్ ఇచ్చుటకు ఏర్పాటు అయింది వన్‌స్టాఫ్ సెంటర్ అని అలాగే 18 సంవత్సరాలలోపు ఆడ పిల్లలపై జరుగు అరాచకాలు, కుల తరగతి, మత విచక్షణ లైంగిక వేదింపులు, వివాహితులపై జరిగే వేదింపులు, బాలల యొక్క రక్షణ కొరకు ఏర్పాటు చేయడమైంది. గృహహింస చట్టం కింద సంబంధిత బాధితులకు డీవీ యాక్ట్ కౌన్సిలర్స్ ద్వారా ఉచిత కౌన్సిలింగ్ నిర్వహించబడుచున్నది అలాగే మీకు గాని ఎవరికైనా సమస్యలు ఉంటే మా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదిస్తే మేము తగిన సూచనలు సలహాలు అందజేస్తామని అలాగే మీ కేసులకు సంబంధించిన లాయర్ అవసరమైతే మా లోక్ అదాలత్ ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ ఏవో ఎస్కే షహనాజ్, డీవీ సెల్ లీగల్ కౌన్సిల్ ఎన్.దేవి ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు జీవకోటికి ప్రాణవాయువును ఇస్తాయి



**కోవూరు, జనవరి 8ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు గానూ, వాతావరణ సమతుల్యతకు గానూ ప్రజలంతా విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని ట్రైనీ కలెక్టర్ అంజనా సింహ అభిప్రాయం వ్యక్తం చేశారు. కోవూరులోని కొత్తూరు గ్రామంలో ఉన్న జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో సోమవారం ఆమె ఏయే కార్యక్రమం నిర్వహిస్తారు అనే విషయాలపై నిశిత పరిశీలన చేపట్టారు. ప్రధానంగా ఈ కార్యాలయం యొక్క విశిష్టత, చేపట్టిన పలు కార్యక్రమాలు గూర్చి డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ సోమయ్య ట్రైనీ కలెక్టర్‌కు వివరించారు. కేంద్రీకృత వీర్య సేకరణ పథకం, పెయ్యదూడల పథకం, మేలుజాతి పశు వీర్య సేకరణ తదితర అంశాలపై ఆమెకు వివరించారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకుముందు కార్యాలయంలో వీర్య సేకరణ, సెమన్ కలెక్షన్ తదితర అంశాలపై నిశిత పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ యశోద, డాక్టర్ వసంతరాయలు, తదితరులు ఉన్నారు.

## ఆర్తనాదాలతో అల్లాడుతున్న ఆంధ్రా



**నెల్లూరు జనవరి 8, ప్రభాతవార్త-వైద్యం** రైతులు, చిరువ్యాపారులు, ఉద్యోగులు ప్రజల ఆర్తనాదాలతో రాష్ట్రం అట్టుడికిపోతోందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ ధ్వజమెత్తాడు. సోమవారం నగరంలోని హరనాథపురంలోని అబ్దుల్‌అజీజ్ నివాసంలో ఆయన విలేఖరులతో మాట్లాడాడు. ఆంధ్రా పరిస్థితి అధోగతిగా మారిందని, రైతుల కన్నీరు, ఆర్తనాదాలు ఈ వైసీపీ ప్రభుత్వానికి వినపడటంలేదన్నారు. వర్షాల వల్ల అతివృష్టి అనావృష్టిలతో అతలాకుతలంగా తయారైందని మండిపడ్డాడు. వాతావరణ మార్పులు ప్రభుత్వపాలసీలతో రైతులు ఎంతో నష్టపోతున్నారని, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు. దేశానికి 63శాతం జీడీపీ రైతులతోనే వస్తుందని అజీజ్ వివరించాడు. వైతు భరోసా కేంద్రాలు రైతు భక్షక కేంద్రాలుగా తయారైయ్యాయన్నారు. తుఫానులో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోలేదనది బడ్జెట్లో పెట్టిన మూడు వేలకోట్లు డిజాస్టర్ ఫండ్ ఏమైందని ఆయన ప్రశ్నించాడు. పేదలకు అన్నంపెట్టే అన్నక్యాంటీన్లను రద్దుచేసిన జగన్ ఇక రైతులను ఏమి ఆదుకుంటాడన్నారు. రాష్ట్రవ్యాప్తంగా షీర్‌వాల్ టెక్నాలజీతో అత్యాధునిక వసతులతో 9లక్షల ఇళ్ళను నిర్మించామని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క ఇంటిని కూడా నిర్మించలేదన్నారు. జగన్‌ని రాష్టానికి ఒక్క పరిశ్రమ కూడా రావడం లేదన్నారు. లూలు, అదాని డేటాసెంటర్, ఫ్రాంక్లిన్, టెంపుల్టన్, రామాయపట్నం పేపర్‌మిల్ లాంటి పరిశ్రమలు ఎన్నో తరలిపోయాయని ఉండిఉంటే నిరుద్యోగ సమస్య తీరిపోయి ఉండేదని ఆబ్దుల్ వెల్లడించారు. జగన్ తన ఎమ్మెల్యేలనే కాదు, తన నీడను కూడా నమ్మే పరిస్థితిలో లేడని, రాష్టాన్ని సంక్షోభం నుండి కాపాడాలంటే చంద్రబాబు సీఎం కావాలని ఆయన అన్నారు. రాష్టానికి ఇర్రీఫేరబుల్ డ్యామేజ్ జరిగిందని, దానిని సరిచేయాలంటే అనుభవం ఉన్న ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశాడు.

## గడువులోగా అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలి

**నెల్లూరు కార్పొరేషన్, జనవరి8, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం లోని డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం సమావేశం మందిరంలో సోమవారంస్పందన వేదికలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి స్వీకరించారు. సమస్యలకు నిర్దిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. సమస్యలు పునరావృతం కాకుండా నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. జన్ భాగీరధి కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని కమిషనర్ ఆకాంక్షించారు. స్పందన అర్జీలను సంబంధిత విభాగాల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం అందించాలని ,అన్ని సమస్యలకు పారదర్శకమైన పరిష్కారాన్ని, సూచించిన గడువులోపు అందించేందుకు కృషి చేయాలని కోరారు.

# యూనివర్శిటికి రూ100 కోట్లతో అభివృద్ధి కృషి



**వెంకటాచలం జనవరి 8 ప్రభాతవార్త** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి 100 కోట్లతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్రవ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి తెలిపారు. మండల పరిదిలో సోమవారం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహన్ని వీసి సుందరవల్లితో కలిసి మంత్రి కాకాణి ప్రారంభించారు. అనంతరం అయన మాట్లడుతూ విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకోచ్చి జిల్లాకు ఒక్క యూనివర్శిటి స్థాపించాలనే అశయంతో జిల్లాలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం జరిగిందన్నారు. యూనివర్శిటి ఏర్పాటుకు కారకులైన వైయస్ఆర్ విగ్రహన్ని వివిఎస్‌యూలో ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందిన్నారు. వైయస్ఆర్ మరణానంతరం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ పనులు మందుకు సాగలేదన్నారు. తిరిగి ప్రభుత్వ అదికారంలోకి వచ్చిన తరువాత యూనివర్శిటిలో పెద్ద ఎత్తున భవనాలు, నిర్మాణాలు మౌళిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్దులకు ఉత్తమైన బోధనం చేయడం ద్వారా న్యాక్ గుర్తింపు రావడం జరిగిందన్నారు. నెల్లూరు జిల్లాకు తలమానికంగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నిలవడం మనందరికి గర్వకారణం అన్నారు. వీసిగా భాద్యలు చేపట్టిన నాటి నుండి విస్‌యూ అభివృద్దికి ఎంతో కృషి చేశారన్నారు. 100 కోట్లతో వీసి ప్రణాళికలు రూపోదించారని మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి బాద్యతలు చేపట్టడం ఖాయమని వెంటనే 100 కోట్లతో యూనివర్శిటి అభివృద్దికి కృషి చేస్తామన్నారు. దేశంలో ఎక్కడలేని విదంగా అమ్మఒడి పధకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. 93 లక్షలతో నిర్మించి సిమెంట్ రోడ్లును మంత్రి ప్రారంభించారు. ఈకార్యక్రములో రిజీస్ట్రార్ రామచంద్రారెడ్డి యూనివర్శిటి ఆద్యాపకులు సిబ్బంది పాల్గోన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించండి

**నెల్లూరు అర్బన్, జనవరి8, ప్రభాతవార్త** జగనన్నకు చెబుదాం(స్పందన)లో వస్తున్న అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం తిక్కన ప్రాంగణంలో జరిగిన జగనన్నకు చెబుదాంలో ప్రజల నుండి జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డిఆర్ఓ లవన్న, జెడ్పిసీఈఓ చిరంజీవి, డిపిఓ సుస్మిత అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లడుతూ ప్రజల నుండి వచ్చే అర్జీలను చదివి అర్థం చేసుకుని అర్జీదారు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే ఎందుకు పరాష్కారం కాలేదో వివరించి రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి అర్జీలు అందించారన్నారు. సుమారు 340 అర్జీదారులు అర్జీలు అందజేసారని జాయింట్ కలెక్టర్ తెలిపారు.



## ప్రమాదానికి గురైన ఉదయగిరి డిపో బస్సు




**ఉదయగిరి, జనవరి8, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని దాసరిపల్లి గ్రామం వద్ద ఉదయగిరి డిపోకు చెందిన ఉదయగిరి-విజయవాడ సూపల్ లగ్సరీ బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ప్రమాణీకులకు స్వల్ప గాయాలు కాగా, బస్సు ముందుభాగం దెబ్బతింది. ప్రమాద స్థలానికి చేరుకున్న డిపో మేనేజర్ ఎమ్.శ్రీనివాసులు మాట్లాడుతూ బస్సు ప్రమాణ సమయంలో ప్రయాణీకులు చాలా తక్కువగా ఉండటం వలన ఎవరికి ఏమి కాలేదని, డ్రైవర్ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో డ్రైవర్ పక్కన ఉన్న డోర్ ఓపెన్ కావడంతో ఆ డోర్ వేసుకునే క్రమంలో డ్రైవర్ కింద పడటం, బస్సు పక్కన ముళ్లపొదల్లోకి దూసుకుని వెళ్లి ఆగిపోయిందని ఆయన తెలిపారు. దుత్తలూరు-ఉదయగిరి 167డిజి హైవే విస్తరణ పనులలో భాగంగా మట్టిరోడ్డుమీద దుమ్ములేవకుండా నీరు చల్లుతుండటంతో బస్సు టైర్లు స్కిడ్ అయ్యాయని ఆయన తెలిపారు. స్వల్ప గాయాలైన డ్రైవర్, ఒక ప్రయాణీకురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి8, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ సోమవారం మధ్యాహ్నం ప్రైవేటు కార్మికులచే జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఇందులో భాగంగా స్థానిక కె.వి.ఆర్.పెట్రోల్ బంక్, మినీ బైపాస్‌రోడ్డు, వనంతోపు, క్రాంతినగర్ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు పేరుకుపోతున్న చెత్తను తొలగించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సంబంధిత శానిటరీ సిబ్బందిని ఆదేశించారు. కాలువల్లో నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె కారణంగా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పర్యవేక్షిస్తున్నామని, నగరప్రజలంతా పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ, శానిటరీ సూపర్వైజర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన కోటశివరామయ్య మెమోరియల్ రాష్ట్రస్థాయి షటిల్ బ్యాట్మింటన్ పోటీలు




**నెల్లూరు, జనవరి8 ప్రభాతవార్త-విద్య** గత రెండురోజులుగా నగరంలోని స్థానిక రంగనాయకులపేట పిఎంఆర్ పాఠశాలలో నిర్వహించిన కోటశివరామయ్య మెమోరియల్ రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు సోమవారం ముగిసాయి. ఈ పోటీల్లో 96 జట్లు పాల్గొనగా ఫైనల్స్‌లో బాపట్ల, గూడూరు, కృష్ణ, నెల్లూరు జిల్లాల జట్లు తలపడ్డాయి. విజేతలుగా కృష్ణాజిల్లాకు చెందిన కిరణ్, చంద్రలు నిలువగా రన్నర్‌గా గూడూరు కు చెందిన సాయి, బషీర్‌లు నిలిచారు. అలాగే తృతీయస్థానాన్ని ప్రకాశం జిల్లాకు చెందిన ఆర్.రాహుల్, గోవింద్‌లు దక్కించుకోగా నాల్గవ స్థానంలో నెల్లూరుకు చెందిన పవన్, రాజేష్‌లు నిలిచారు. అలాగే ఐదవ స్థానాన్ని నగరానికి చెందిన గోవింద్, బి.ఆదిలు కైవశం చేసుకున్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహకులు కోట సూర్యనారాయణ మాట్లాడుతు గత 8 సంవత్సరాలుగా తమ తండ్రిగారి జ్ఞాపకార్ధం ఈపోటీలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ ఏడాది కూడా రెండు రోజులపాటూ నగరంలో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించటం జరిగిందన్నారు. ఈ పోటీల విజయవంతానికి కృషిచేసిన అందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపరిచి విజేతలైన వారికి ప్రథమ బహుమతిగా రూ.25వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15వేలు, తృతీయబహుమతిగా రూ.10వేలు, నాల్గవ బహుమతిగా 7వేలు, ఐదవ బహుమతిగా రూ.5వేల నగదును ముఖ్యఅతిధులు అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు నెరోలాక్ పెయింట్స్ ఆధ్వర్యంలో టీషర్ట్స్‌ను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి మల్లిఖార్జున, సివి.శరణ్‌కుమార్, నున్నా రమేష్, సునీల్, గోదావరి గిరిబాబు, అమరా వెంకటేశ్వర్లు, హనుమంతరావు, సుకుమార్, శశి, సుబ్రహమణ్యం, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులు పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** జిల్లాలో ఉన్న పాడి రైతులు పశు సంవర్ధక శాఖ అందిస్తున్న వినూత్న పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో సోమవారం ఆయన పలు రికార్డు రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పశువులకు ఈ నెల 2 వ తేది నుంచి 31వ తేది వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నామన్నారు. పాడి రైతులు ఈ మంచి కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా గత నెలలో కూడా పీపీఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇప్పటివరకు 14.84 లక్షల మేకలకు, గొర్రెలకు టీకాలు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నాలుగు నెలల నుంచి 8 నెలలు వయస్సు గల దూడలకు బ్రూసెల్లాస్ వ్యాధి నిరోధక టీకాలను వేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా జగనన్న పశు ఆరోగ్య సురక్ష కార్డులను జిల్లాలో 1.20 లక్షలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్డుల్లో రైతు పేరు, పశువుకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ కార్డులో పొందుపరచడం జరుగుతుందన్నారు.

మొత్తం దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్లఓ నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పెయ్యదూడల ఉత్పత్తి పథకాన్ని పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో సెక్స్‌డ్ స్టార్టెడ్ సెమన్ 6 వేలు వేయాలని నిర్ణయించగా.. ఇప్పటివరకు 3 వేలు పూర్తిచేయడం జరిగిందన్నారు. ఈ పథకం కింద పెయ్యదూడలు ఉత్పత్తి చేసేందుకు 1350 కాగా..ప్రభుత్వం 850 రూపాయలు సబ్సిడీ భరిస్తుందని, కేవలం రైతు 500 చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఒకవేళ సూడి నిలవకపోతే రైతు కట్టిన నగదు తిరగి ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పశు గ్రాస విత్తనాలు 70 శాతం సబ్సిడీతో అంతజేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం టీఎంఆర్‌కింద నాలుగు మెట్రిక్ టన్నుల దాణాను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సోమయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, వీపఏ సజ్జాద్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

## 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు అద్భుతం



**బుచ్చి జనవరి 8 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని జొన్నవాడ రోడ్డు సెంటర్‌లో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,మోర్ల మురళీ,జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, సీనియర్‌నాయకులు మేనకూరు సీతారామిరెడ్డి ,ఎస్‌సిసెల్ అధ్యక్షులు బట్టా విల్సన్ గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 19న అంబేద్కర్ మెమోరియల్ పార్క్‌లో 4 వందల కోట్ల రూపాయాలతో 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం మరియు ఏసి హాల్‌లో అంబేద్కర్ జీవిత విషయాలు తెలియజేశాలా మినీ థియేటర్ మిగిలిన మూడుహాల్లో మ్యూజియం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈనెల 19న జరగబోయే విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డిపాళెంలోని జొన్నవాడ రోడ్డు సెంటర్‌లో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్మరించుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం ఎస్‌సిసెల్ అధ్యక్షులు బట్టా విల్సన్ మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదప్రజల పక్షపాతి అని ఆయన ప్రశంసించారు. విజయవాడలో 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అద్భుతమని అన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు యరటపల్లి శివకుమార్‌రెడ్డి,బిట్రగుంట ప్రమీలమ్మ,కోడూరు మధుసూదన్‌రెడ్డి, యానాదిరెడ్డి, షేక్.రసూల్, చింతం చలపతి, షేక్.బాబు, కో అప్షన్ మెంబర్ షేక్.ఇర్షాద్, కౌన్సిలర్ నాగరాజు, బిట్రగుంట సురేష్, కావలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.

## కావలి వన్‌టౌన్ సిఐ రాజేష్‌ని కలిసిన పంగా వెంగళ్‌రెడ్డి



**కావలి రూరల్, జనవరి 8 ప్రభాతవార్త :** కావలి ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన యం.రాజేష్‌ను మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి వీరాభిమాని పంగా వెంగళ్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్వీట్స్ అందజేసి అభినందించారు. సిఐతో కొంతసేపు వెంగళ్‌రెడ్డి మాట్లాడారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



**రాపూరు,జనవరి08ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు యంపీడీఓ కార్యలయంలో జన్ భాగిదారి కార్యక్రమంలో సోమవారంరాపూరు యంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్నలు డాక్టర్ బిఆం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అయితే ఈ కార్యక్రమానికి యంపీడీఓ అప్పాజీతో పాటుకార్యలయంలోని ఇతర సిబ్బంది హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు చైర్మన్‌చెన్ను బాస్కర రెడ్డి, మండల కోఆప్షన్ సయ్యద్, రాపూరు బిట్ 2 యంపీటీసి రేవూరు రామచంద్రయ్య,నాయకులు మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి,యంఆర్‌ఫిఎస్ వెంకటగిరి నియోజకవర్గం ఇన్‌చార్జ్ గోవిందు రంగయ్య,కూకాటి పెంచలయ్య, సమయం ప్రసాద్,రేవూరు చిరంజీవి, కూనిపోగు కన్నయ్య తదితరులున్నారు.అంబేద్కర్‌కు ఘన నివాళిజన్ భాగిదారి కార్యక్రమంలో భాగంగా రాపూరు యంపీడీఓ అప్పాజీ వైస్ యంపీపీ పోలంరెడ్డి పెంచల రెడ్డి,మండల కన్వినర్ పాపకన్ను దయాకర్ రెడ్డి, జెసిఎస్ కన్వినర్ దందోలు నారాయణ రెడ్డి ఇతర వైసిపి నాయకులతో యంపీడీఓ కార్యలయం సిబ్బందితో కలసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## రాపూరులో ఘనంగా నేదురుమల్లి జన్మదిన వేడుకలు



**రాపూరు,జనవరి08ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని యంపీడీఓ కార్యలయంలో సోమవారం తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్, వెంకటగరి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త నేదరుమల్లిరాంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా రాపూరు మండల వైసిపి ఆధ్యక్షుడు పాపకన్ను దయాకర్ రెడ్డి కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో జెసియస్ కన్వినర్ దందోలునారాయణ రెడ్డి,వైస్ యంపీపీ పోలంరెడ్డి పెంచల రెడ్డి,పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి,మాదమాల పిచ్చి రెడ్డి,రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ, రేవూరు వరబాబు, పలువురు సర్పంచ్‌లు,యంపీటీసిలు సర్పంచ్‌లు,వైసిపి నాయకులు హాజరైనారు.

## ముగ్గుల పోటీల విజేతలకు అవార్డులు



**సిద్దవరం(రాపూరు),జనవరి08ప్రభాతవార్త:** సిద్దవరం మెయిన్ గ్రామంలోని ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం క్రాంతి..సంక్రాంతి ఉత్సవాలలో బాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన జువ్వలగుంట అనిత, పాయసం అనితలకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని సయ్యద్ షకీలా బహుమతులను అందజేశారు. ఈ సందర్బంగా డాక్టర్‌బాబా సాహెబ్ అంబేద్కర్, భారత దేశ తోలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి, తోలి ముస్లిం మహిళా ఉపాధ్యాయినిషేక్ ఫాతిమా చిత్రపటాలకు పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎంటిఎస్‌ఉపాధ్యాయుడు షేక్.యం.గౌస్‌మోహిద్దీన్, ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనారిటీ ఫోరం మహిళా ఆధ్యక్షురాలు వి.ఆరుణ,యునైటెడ్ ఫోరం మండల ఆధ్యక్షుడు ఒరుపల్లి రాజారత్నం, ఆర్గనైజర్ కుంచం వేమయ్య, కనుపూరు శంకరయ్య తదితరులున్నారు.

## స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి



**కావలి రూరల్, జనవరి 8 ప్రభాతవార్త :** స్వామి వివేకానందను స్పూర్తిగా తీసుకొని ఆయన బోధనలపై అవగాహన పెంచుకుని ప్రతి ఒక్కరు బాధ్యతా యుతమైన పౌరులుగా ఎదగాలని లోక్‌అదాలత్ సభ్యులు యం. మాల కొండారెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం గౌరవరం ఉన్నత పాఠశాలలో సోమవారం స్వామి వివేకానంద బోధనలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాలకొండారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, దేశభక్తితో ఉన్నత విద్యనభ్యసించాలని కోరారు. ఉక్కు నరాలు, ఇనుప కండరాలు కలిగి వజ్ర సంకల్పంతో ఆరోగ్యవంతమైన యువత దేశానికి అవసరమన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలను స్పూర్తిగా తీసుకొని సనాతన ధర్మాన్ని అవలంభిస్తూ ఎదగాలని కోరారు.నేటి యువత వ్యసనాలకు దూరంగా ఆరోగ్యవంతంగా జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యం.వెంకటేశ్వర్లు, ఎ.రమాదేవి, కె.జ్యోతికుమారి, జి.విశాలక్షి, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశంలో చెత్తపై పన్ను వేసే ఏకైక పార్టీ వైసీపీ

**నెల్లూరు జనవరి 8, ప్రభాతవార్త-వైద్యం :** ఐదేళ్ళు పూర్తి కావస్తున్న వైసీపీ పాలనలో జగన్ ఒకచేత్తో ఇస్తూ మరో చేత్తో కాలుకుంటున్నాడని మేము చేస్తున్న ప్రచారంలో స్వయానా ప్రజలే అంటున్నారని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నవాళ్ల నుండి పెద్దవాళ్ళకు అందరూ కుడిచేత్తో రూ.10 ఇచ్చి మడమచేత్తో రూ.100 తీసుకుంటున్నాడంటున్నారన్నారు. నిత్యావసర ధరలు, విద్యుత్ చార్జీల ధరలు పెరిగాయని, మామూలుగా అయితే కరంటు తీగలు పట్టుకుంటే షాక్ కొడతాయని, అయితే ఆంధ్రాలో ప్రజలు, జగన్ అన్న నెలనెలా ఇచ్చే కరంటు బిల్లులు పట్టుకుంటే షాక్ కొడుతోందంటున్నారని శ్రీధర్‌రెడ్డి అన్నారు. భవన నిర్మాణాం చేపట్టాలంటే ఇసుక అందనంత ఎత్తుకు చేరుకుందన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఇసుకను ఉచితంగా ఇచ్చిందన్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల కార్పొరేషన్ల నుంచి రుణాలు మంజూరు చేసేవాళ్ళని, నేడు కార్పొరేషన్ల నుంచి ఎలాంటి రుణాలు వ్యాపారాలు చేసుకునేందుకు మంజూరు కావడంలేదంటున్నారని కోటంరెడ్డి తెలిపారు. ఆటోలకి ఆటోమిత్ర ఉంటే ఏడాదికి రూ.10వేలు వస్తాయని, ఆ వచ్చిన డబ్బులు ఏడాదికి ఆ ఆటోకి పెనాల్టీరూపంలో రూ.12వేల నుండి రూ.13వేల వరకు వేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. పేదవాడి ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్లను తొలగించి మూసి వేయడం సమంజసం కాదని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నాక్యాంటీన్లను తిరిగి ప్రారంభించాలని తనని కోరుతున్నారని ఆయన తెలియచేశారు. జగన్ వాటిని తీసివేయకుండా కనీసం జగనన్న క్యాంటీన్లు అని అయినా పేరు మార్చి పేదల ఆకలి తీర్చిఉంటే బాగుండేదని శ్రీధర్‌రెడ్డి అన్నారు. పక్క రాష్ట్రం చెన్నైలో దివంగత మాజీముఖ్యమంత్రి జయలలిత పెట్టిన అమ్మక్యాంటీన్లను, ప్రభుత్వం మారినా ప్రస్తుత సీఎం స్టాలిన్ ఎలాంటి భేషజాలకు పోకుండా, ఆపేరును కూడా మార్చకుండా అలాగే కొనసాగిస్తున్నాడని ఆయన గుర్తుచేశాడు. రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుకలు వచ్చే పరిస్థితులేవన్నారు. ఆర్టీసీ చార్జీలు ఎన్నిసార్లుగా పెరిగాయనేది లెక్కలేదన్నారు. అలాగే భూములు అమ్మాలన్నా, కొనాలన్నా రిజిస్ట్రేషన్ చార్జీలతో విపరీతంగా వైసీపీ ప్రభుత్వం పెంచేసిందన్నారు. కార్పొరేషన్‌కి రోడ్లు, కాలువలు, చెత్త ఎత్తమని పన్నులు చెల్లిస్తున్నాం కదా, మరి చెత్తకి ప్రత్యేకంగా పన్ను ఎందుకు కట్టాలని ప్రశ్నిస్తున్నారని, ఇలాంటి దేశంలో ఇప్పటివరకు ఎక్కడా చూడలేదంటున్నారని ఎమ్మెల్యే అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు, సాధారణ ఉద్యోగుల్లో కూడా ఈ ప్రభుత్వంలో తీవ్ర అసహనం నెలకొందన్నారు. అంగన్వాడీ, పారిశుద్ధ్య కార్మికులు రోడ్లపై నిరసనలు తెలియచేస్తుంటే, మానవతాదృక్పథంతో వాళ్ళ చర్చించి వాళ్ళ సమస్యలను పరిష్కారం చేయకుండా వారిపై జులుం చేయడం దారుణమన్నారు. ఇవి ఎన్నికల ముందు జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చమని కోరుతుంటే వారిపై దుర్మార్గంగా వ్యవహరిస్తోందో ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. డిగ్రీలు, పోస్టుగ్రాడ్యుయేషన్లు, బీటెక్, ఎంటెక్‌లు చేసి రూ. 5వేలకు వాలంటీరైన మేము గొడ్డుచాకిరీ చేస్తున్నామని, ఈసారి కూడా జగన్‌కి ఓట్లువేస్తే మరో ఐదు ఏళ్ళు రూ.5వేలకే పనిచేయాల్సివస్తోందని, జగన్ పరిశ్రమలు తేవడం లేదని, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేయడంలేదని, పరిశ్రమ స్థాపకులు ఆంధ్రాకి దండం పెట్టి వెళ్ళిపోతున్నారని యువత చెపుతున్నారన్నారు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో టీడీపీకి ఓటువేసి మా న్యాయమైన కోర్కె అయిన వేతనాలు పెంచుకుంటామంటామని, మాలో కూడా ఉద్యోగాలు వస్తాయని వారు తనకు తెలిపారన్నారు. వాలంటీర్లలో కూడా జగన్‌పై తీవ్ర వ్యతిరేకత ఉందని కోటంరెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగాలు రావాలన్నా ఉద్యోగాలు భర్తీ కావాలన్నా, పరిశ్రమలు రావాలన్నా టీడీపీ-జనసేనలు అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నారు. మన బిడ్డలు ఉద్యోగాలు, సంక్షేమ కార్యక్రమాలు రావాలంటే ఈ రాష్ట్రంలో టీడీపీ జనసేన కూటమి గెలుపొందాలని ప్రజల్లో బలీయమైన కోరిక ఉందని ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుకు సాగాలంటే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రానికి రాజధాని కావాలంటే ఎట్టి పరిస్థితుల్లో టీడీపీ అధికారంలోకి రావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశాడు. సోషల్ మీడియాతో ఎవరికి వారే టీడీపీకి ఓటు ఎందుకు వెయ్యాలనేదాన్ని తెలిపాలన్నారు. గతంలో సహజమరణం, అయితే రూ.2లక్షలు లేకపోతే రూ.5లక్షలు చంద్రభీమాని ఎత్తేశాడని, కనీసం జగనన్న భీమా అనేపేరు పెట్టి అయినా భీమాను అందించవచ్చుకదాని కోరుకుంటున్నారని శ్రీధర్‌రెడ్డి అన్నారు. పూర్తిగా భీమాలనే రద్దుచేసిన ఘనుడు జగన్ అని అన్నాడు. వైసీపీ ప్రభుత్వంలో వ్యాపారస్తులు కష్టపడి పనిచేసుకుంటుంటే, ఆ వ్యాపారస్తుల దగ్గరకి వైసీపీ పెద్దలువెళ్లి ఆ వ్యాపారాన్ని స్వాధీనం చేసుకుని నీకు ఇంత ఇస్తామని అంటున్న దుర్మార్గులన్నారు. ఇసుక, మైనింగ్, క్వాడ్జ్ మీద ఆధారపడి జీవిస్తున్న తరుణంలో దానికి అంతర్జాతీయంగా మంచిధర పలకడంతో ఇష్టారాజ్యంగా ఇతరులకి హక్కులు ఉన్నా వాటితో మాకు సంబంధంలేదని, దానిని మేమే తీసుకుని అమ్ముకుంటామని ఆ క్వాడ్జ్ కుటుంబాలను రోడ్డుపాలు వైసీపీ పెద్దలు రోడ్డుపాలు చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డాడు. అలా కాదంటే పోలీసులు, రెవెన్యూ, మైనింగు అంటూ ఆ యజమానులను భయభ్రాంతులకు గురిచేస్తూ నేతలు రూ.26వేలు, రూ.30వేలకు అమ్ముకుంటూ, క్వారీల యజమానులకు మాత్రం రూ.2వేలు, రూ.3వేలు ఇస్తున్నారని శ్రీధర్‌రెడ్డి మండిపడ్డాడు. ఏదిఏమైనా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలందరు ఏకమై జగన్‌కి బుద్ధిచెపుతూ, చంద్రబాబుని సీఎం చేసుకోవాలని ఆయన కోరారు.

## రైతులు అతివృష్టి అనావృష్టిలతో అతలాకుతలం



**నెల్లూరు జనవరి 8, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్రవ్యాప్తంగా తుఫానుతో పడిన భారీవర్షాలతో రైతు కుటుంబాలు అతలాకుతలం అయిపోయారని తెలుగుదేశం రైతు రాష్ట ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకృష్ణమనాయుడు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో రాధాకృష్ణమనాయుడు విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలతో వరి పంటతో తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం అందకపోవడంతో వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు వారి కుటుంబాల్లో ఉన్నాయన్నారు. వరదలతో నష్టపోయిన పంటను అటు రాజకీయ నాయకులు, ఇటు అధికారులు కాని ఇప్పటి వరకు అంచనా వేయలేదన్నారు. ఆంధ్రాలో రైతుల పరిస్థితి అధోగతిగా మారిందని, రైతుల కన్నీరు, ఆర్తనాదాలు ఈ వైసీపీ ప్రభుత్వానికి వినపడటంలేదన్నారు. వర్షాల వల్ల అతివృష్టి అనావృష్టిలతో అతలాకుతలంగా తయారైందని మండిపడ్డాడు. వాతావరణ మార్పులు ప్రభుత్వపాలసీలతో రైతులు ఎంతో నష్టపోతున్నారని, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు. దేశానికి 63శాతం జీడీపీ రైతులతోనే వస్తుందని అజీజ్ వివరించాడు. వైతు భరోసా కేంద్రాలు రైతు భక్షక కేంద్రాలుగా తయారైయ్యాయన్నారు. తుఫానులో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోలేదనది బడ్జెట్లో పెట్టిన మూడు వేలకోట్లు డిజాస్టర్ ఫండ్ ఏమైందని ఆయన ప్రశ్నించాడు. పేదలకు అన్నంపెట్టే అన్నక్యాంటీన్లను రద్దుచేసిన జగన్ ఇక రైతులను ఏమి ఆదుకుంటాడన్నారు. రాష్ట్రవ్యాప్తంగా షీర్‌వాల్ టెక్నాలజీతో అత్యాధునిక వసతులతో 9లక్షల ఇళ్ళను నిర్మించామని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క ఇంటిని కూడా నిర్మించలేదన్నారు. జగన్‌ని రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రావడం లేదన్నారు. లూలు, అదాని డేటాసెంటర్, ప్రాంక్లిన్, టెంపుల్టన్, రామాయపట్నం పేపర్‌మిల్ లాంటి పరిశ్రమలు ఎన్నో తరలిపోయాయని ఉండిఉంటే నిరుద్యోగ సమస్య తీరిపోయి ఉండేదని ఆబ్దుల్ వెల్లడించారు. జగన్ తన ఎమ్మెల్యేలనే కాదు, తన నీడను కూడా నమ్మే పరిస్థితిలో లేదని, రాష్ట్రాన్ని సంక్షోభం నుండి కాపాడాలంటే చంద్రబాబు సీఎం కావాలని ఆయన అన్నారు. రాష్ట్రానికి ఇర్రీఫెరబుల్ డ్యామేజ్ జరిగిందని, దానిని సరిచేయాలంటే అనుభవం ఉన్న ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశాడు. ఈ సమావేశంలో మీపి మునస్వామి, ఎం రమణారెడ్డి, ఈపూరు సుబ్బారెడ్డి, శ్రీకాంత్‌నాయుడు, ఎన్ మల్లిఖార్జున్‌లు పాల్గొన్నారు.

## ఎంపీ ఆదాలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**నెల్లూరు సిటీ, జనవరి 8, ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్భంగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిల్లివేటి సంజీవయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఎంపీ ఆదాల కార్యాలయంలో ఎమ్మెల్యే కిల్లివేటి సంజీవయ్య ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కిల్లివేటి సంజీవయ్యను ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి అభినందించారు. నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీ ఆదాలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



**నెల్లూరు సిటీ, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి సోమవారం ఎంపీ ఆదాల కార్యాలయంలో పలువురు ప్రముఖులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు నూనె మల్లిఖార్జున యాదవ్, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షిస్తూ పేరుపేరునా ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి పలువురు ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## గురువిందపూడిలో బాబు ష్యూరిటీ -భవిష్యత్తు గ్యారెంటి



**మనుబోలు,జనవరి 8,ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గంలో ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయి,ఓడిపోయి అలసిపోయానని,వచ్చే ఎన్నికల్లో నన్ను గెలిపించాలనీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు ,మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.మండలంలోని గురువిందపూడి గ్రామంలో సోమవారం సాయంత్రం బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటి కార్యక్రమములో చంద్రమోహన్‌రెడ్డి పాల్గొని అరుందతివాడ రచ్చబండ వద్ద మాట్లాడారు.తాను రాజకీయాల్లో ఉన్న ఆస్తిని పోగొట్టుకొని,మంత్రిగా ఉన్నప్పుడు కూడా బాడుగ ఇళ్ళల్లో నే నివసించానని,తాను ఎలాంటి అవినీతి కి పాల్పడలేదన్నారు.ప్రస్తుత రాష్ట మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి చేత నువ్వు ఓడిపోయావ్ అంటూ విమర్శలు చేస్తున్నారనీ ,వచ్చే ఎన్నికల్లో ఈ పరిస్థితి రాకుండా తనను గెలిపించాలని వేడుకున్నారు.మిచౌంగ్ తుఫాన్‌లో సర్వేపల్లి నియోజకవర్గంలో 91,290 రేషన్‌కార్డులు ఉంటే నామమాత్రంగా కొంత మంది గిరిజనులకు మాత్రమే పంపిణీ చేశారనీ,51కోట్ల 61 లక్షల రూపాలయ పరిహారం మంత్రి గా ఉండి కూడా ఎందుకు ఇవ్వలేకపోయాడంటూ ప్రశ్నించారు. 2015 నవంబర్ లో తమ పార్టీ అధికారంలో ఉంటే 4 వేల రూపాయలు నగదు పరిహారం ,20 కేజిల బియ్యం ఎస్సీ,ఎస్టీ ,బిసి లకు పంపిణీ చేసినట్లు తెలిపారు.రాష్ట్రం అప్పుల పాలైందని,81 వేల కోట్లు ఏటా చెల్లించాలనీ,లక్ష,ఎనిమిది కోట్లు చేసిన పనులకు బిల్లులు ఇవ్వాల్సివుందని సోమిరెడ్డి తెలిపారు.సర్వేపల్లి నియోజకవర్గంలో తెల్లరాయి అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు మంత్రి నన్ను తిడుతున్నారనీ,నా వల్లనే ఈ అక్రమ రవాణా ఆగిందని గుర్తు చేశారు.ముందుగా సోమిరెడ్డి కి గురువిందపూడి హైవే నుండి బైక్ ర్యాలీ తో ఘన స్వాగతం పలికారు.ఆ గ్రామ టిడిపి నాయకులు చెన్నూరు సుధీర్‌రెడ్డి,సర్వేపల్లి శివకుమార్,ఆడిపూడి శ్రీహరి రెడ్డి,మోమిడి ప్రసాద్,విజయ్‌శేఖర్‌రెడ్డి,హనుమా,పి.అనిల్,తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి రాధాకృష్ణ నాయుడు,టిడిపి మండల అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి,పోన్నూరు రామకృష్ణయ్య,పచ్చిపాల రామిరెడ్డి,నూనె లక్ష్మయ్య,మెడికొండ రామానాయుడు,సాని వెంకటరమణయ్య,రాయపాటి కిరణ్,చింతల వెంకటేశ్వర్లు ,కలికి రమేష్ రెడ్డి,శివుడు రాజాగౌడ్,సర్పంచ్ సునీల్,చదలవాడ కృష్ణమనాయుడు,చిట్టిబాబు తదితరులు పాల్గోన్నారు.

## అవ్వ,తాతల ముఖాలలో చిరునవ్వులు



**జలదంకి,జనవరి8,ప్రభాతవార్త:** పేద ప్రజలకోసం ఎన్నో సంక్షేమ పదకాలు ప్రవేశపెట్టి పకడ్బంది అమలుతో అందరి వాడుగ కొనియాడబడుతున్న మన ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్ మూడువేలకు పెంచి అవ్వ,తాతల ముఖాలలో చిరునవ్వు లుచిందేలా చేశాడని ఉదయగిరి నియోజ కవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి అన్నారు.సోమవారం స్తాని క ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో నిర్వ హించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమానకి ముఖ్యఅతిదిగ హాజరయ్యారు.ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు తన సమర్దపాలనతో దేశానికి ఒక రోల్‌మోడల్‌గ సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని అన్నారు.దేశంలోనే ఎక్కువ పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని మేకపాటి వివరించాడు.పించన్ 3వేలు పెంపు ప్రజలందరి ఆశీస్సులతోనే జగనన్న చేపట్టారని తెలిపాడు.గత తెలుగుదేశం పాలనలోపించన్ తీసుకునేందుకు ప్రతి నెలా పడిగాపులు కాచేవారని ప్రస్తుతం ఆదివారమైనా,పండుగల సెలవైన ఒకటవ తేదీన వాలంటీర్ ద్వార మీయింటికే వచ్చి నగదు అందజేస్తున్నారని చెప్పాడు.మహిళలకు ఎంతో ప్రాధాన్య తనిస్తు మహిళా పక్షపాతిగ ప్రశంసలందుకుంటున్నారని హర్షద్వానాల నడుమ అన్నారు.ఇలా ఎన్నో ,ఎన్నె న్నో అంటు రాజగోపాలరెడ్డి వివరించి రాష్ట్రం మరింత ముందుకుపోవాలంటే అందరికి మరింతగసంక్షేమ పదకాలు చేరువవ్వాలంటే మరోమారు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సి న అవసరం ఎంతైనావుందని కావున రాబోయే ఎన్నికల్లో మరోమారు అందరు ఆయనకు అండగ నిలవాలని పిలుపు నిచ్చారు. అంతకు ముందు ఆయనకు మహిళలు పూలవర్షంతో స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మండలపార్టీ అద్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి,పార్టీ జిల్లా ప్రచారకార్యదర్శి ఇస్కా మదన్‌మో హన్‌రెడ్డి, జట్‌పిటిసి సభ్యురాలు మేదరమెట్ల శివలీలమ్మ,సొసైటి అద్యక్షుడు రవిరెడ్డి,మండల సచివాలయాల కన్వీనర్ ఇందిరమ్మ,ఎస్‌వి శేషారెడ్డి,పలువురు నాయకులు,అదికారులు పొల్గొన్నారు.

## కోర్టు ఆర్డర్ ధిక్కరించి మా పొలంలోకి ప్రవేశించారని బాధితులు ఆవేదన



**తోటపల్లిగూడూరు, జనవరి 8, ప్రభాతవార్త :** మండలంలోని కోడూరు బిట్టు-2 నెల్లిమిట్ట కండ్రిగకు చెందిన తమ్మిరెడ్డి పెంచలయ్య పొలానికి సంబంధించిన భూవివాదం న్యాయస్థానాలలో చాలాకాలంగా నడుస్తుంది. కోడూరు కండ్రికకు సంబంధించిన, సర్వే నెంబరులో 42/39లో అనాధిగా తమ స్వాధీనంలో ఉన్న భూమిపై తమకు కోర్టు ద్వారా అనుకూలమైందని, కొత్త కోడూరు గ్రామానికి చెందిన కావల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సోమవారం దౌర్జన్యంగా కొంతమందితో రౌడీ మూకలతో మారణాయుధాలు తీసుకొచ్చి బెదిరించి, భూమిని దున్నడం పట్ల పెంచలయ్య కుమారుడు, తమకు జరిగిన అన్యాయంపై విలేకర్లతో బావురుమన్నారు. తమకు ఈ భూమిపై సర్వహక్కులు కలిగి ఉన్నామని, రీ సర్వేలో పాసుబుక్ కూడా ఇచ్చారని తెలిపారు. తాము కూడా ఈ విషయమై అప్పీలుకు పోయి ఉన్నామని తెలియజేశారు. తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి తమ భూమిని కాజేయాలన్న ఆలోచనతో కావలిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వివేకానందరెడ్డి దౌర్జన్య చర్యలకు పూనుకున్నాడని తెలిపారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు స్పందించి వాస్తవ రికార్డులు పరిశీలించి న్యాయం చేయాల్సిందిగా వారు పోలీసు శాఖ, న్యాయశాఖను కోరారు.

## టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా శాంతికుమారి



**ఉదయగిరి,జనవరి8,ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సతీమణి శ్రీమతి శాంతికుమారి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా నియమించడంపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీమతి శాంతికుమారి మాట్లాడుతూ నాపై నమ్మకముంచి పార్టీ పదవి అప్పగించడం పట్ల సంతోషంగా ఉందని తెలిపారు.తెలుగుదేశంపార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని 2024లో జరిగే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని ఆమె తెలిపారు.తెలుగుదేశంపార్టీ యొక్క విధివిధానాలను జాతీయ నాయకులు చంద్రబాబునాయుడు సూచనలను,వారి ఆదేశాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లే విధంగా కార్యచరణ రూపొందించి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్,రాష్ట్ర అధ్యక్షులు కె.అచ్చెంనాయుడు ఆదేశాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ముఖ్యంగా మహిళలను చైతన్య పరిచే విధంగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల ద్వారా విధులునిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు ,మహిళలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఈ నెల 10నుంచి ఆడుదాం ఆంధ్రా పోటీలు

**వలేటివారిపాలెం జనవరి 8, ప్రభాతవార్త :** ఈ నెల 10వతేదీ నుంచి 12వతేదీ వరకు ఆడుదాం ఆంధ్రాపథకంలో బాగంగా వలేటివారిపాలెం హైస్కూలులో మండల స్థాయి ఆటలపోటీలు నిర్వహించనున్నారు.అదేవిధంగా 17నుంచి 20వరకు చుండి మోడల్ స్కూలు నిర్వహించే ఈ పోటీలను ఆశావహులంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రఫీక్ అహ్మద్ సూచించారు. పూర్తి వివరాలకు సంబందిత పిజికల్ డైరక్టర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ ఇంటూరి భారతిలు హాజరుకానున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు,ప్రజాప్రతినిధులంతా పాల్గొని జయప్రదంచేయాలని ఎంపీడీవో విజ్ఞప్తిచేశారు.

## బోగోలులో సామాజిక న్యాయంపై ప్రతిజ్ఞ



**బిట్రగుంట, జనవరి 8 ప్రభాతవార్త** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల ఎత్తు కల్గిన విగ్రహాన్ని ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరణ నేపథ్యంలో జన్‌బాగాగారి కార్యక్రమంలో భాగంగా బోగోలు అంబేద్కర్ విగ్రహం ఎదుట సోమవారం ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపీడీవో అమ్మిరెడ్డి వెంకట సుబ్బారావు, తహసీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం సచివాలయ స్థాయి అధికారుల చేత సామాజిక న్యాయానికి కట్టుబడి వుంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ, రెవెన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా రామ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**సైదాపురం, జనవరి 8, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని సొసైటీ కార్యాలయంలో వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ జన్మదిన వేడుకలు మండల వైసీపీ అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు, మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాసరాజు, సొసైటీ అధ్యక్షులు గోగినేని శివకుమార్ నాయుడు, గ్రామ సర్పంచ్ వెందోటి శారదమ్మ, ఉపసర్పంచ్ బొలిగర్ల శివకుమార్ యాదవ్, వైసీపీ సీనియర్ నాయకులు మాలకొండారెడ్డి, కమలపూడి సుబ్బారెడ్డి, వరప్రసాద్‌రాజు, వివేక్‌రెడ్డి, చంద్రారెడ్డి, శంకర్‌రెడ్డి,రాజ శేఖర్‌నాయుడు,మల్లారపు పెంచలయ్య,ఆవుల సాంబయ్య, కోలారమేష్, నాగరాజు, యోగి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట, కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు



**సైదాపురం, జనవరి 8, ప్రభాతవార్త** మండలంలో ఎవరైనా పేకాట, కోడిపందాలు, బెల్టు షాపులు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సైదాపురం ఎస్సై వెల్లా వాసు హెచ్చరించారు. మండల పరిధిలోని పోతేగుంట-తోకలపూడి మధ్యలో ఉన్న తెలుగుగంగ కాలువ సమీపంలో కోడి పందాలు నిర్వహిస్తున్న వారిపై ఆదివారం సాయంత్రం ఎస్సై తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి మూడు కోళ్ళు, రూ.5వేలు నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. సోమవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో ఎవరైనా కోడిపందాలు, పేకాట నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తూ అక్రమంగా మద్యం అమ్మినా వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా మండలంలో ఉన్న దాబాలలో మద్యం తాగేస్తే యజమాన్యంపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఎలక్షన్ సమీపిస్తున్న నేపథ్యంలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## దేశానికి మార్గనిర్దేశకుడు అంబేద్కర్



**వరికుంటపాడు,జనవరి 8,ప్రభాతవార్త** : భారతావనికి మార్గ నిర్ధేశాన్ని రాజ్యాంగం రూపంలో చూపిన మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున,ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి లు అన్నారు.జన్ భగేదరి కార్యాక్రమములో భాగంగా వరికుంటపాడు,తిమ్మారెడ్డిపల్లి లో సర్పంచ్ లు కొండెపోగు దిలీప్‌కుమార్,మేడిద నారాయణమ్మ ఆధ్వర్యంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.వరికుంటపాడు బస్ స్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు.వరికుంటపాడు ఎంపిడిఓ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తిమ్మారెడ్డిపల్లి లో సర్పంచ్ మేడిద నారాయణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ మేధాసంపత్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున మాట్లాడుతూ ఈ నెల 19 న విజయవాడ స్వరాజ్ మైదానంలో అంబేద్కర్ కాంస్య విగ్రహం,స్మృతివనం లను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరిస్తారనీ,అందులో భాగంగా వాడవాడలా,పల్లెపల్లె న అంబేద్కర్ జీవిత సత్యాలను తెలుపడం కోసం ఈ జన్ భగేదరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అంబేద్కర్ జీవిత కాలంలో ఆయన అనుభవించిన కష్టాలను,దేశ ప్రజల కోసం చేసిన కృషి ని గూర్చి వివరించారు.బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో చూపిన మార్గంలో పయనిస్తామని మద్దతు తెలుపుతూ ప్రతిజ్ఞ చేశారు.అలాగే బ్యానర్ పై సంతకాలు చేశారు. సోసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు,వైకాపా మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయడు,,వైస్ ఎంపిపి చెంచల మధు,ఎంపిటిసి సభ్యురాలు వసంత కుమారి,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జిలానీ భాష,నేతలు మాగంటి శ్రీనివాసులు,దాసరి యర్రా ఓబ య్య,జక్కం శ్రీనివాసులు రెడ్డి,రాయవరపు మదుసూధన్‌రావు, పోలుబోయినమల్లికార్జున,సు బ్బారెడ్డి, నరేష్ ,మేడిద వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ రసూల్,పంచాయతీ కార్యదర్శులు బద్దిపూడి హరి,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్య సేవలు



వరికుంటపాడు,జనవరి 8,ప్రభాతవార్త :కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని ఇస్కపల్లి గ్రామంలో పేదలకు ఉచితంగా వైద్య సేవలను నిర్వహించారు.సంజీవని ఆరోగ్య రథం ద్వారా ఈ ప్రత్యేక వైద్యశిబిరంలో 122 మంది రోగులకు వివిధ వ్యాధులకు సంబందించి వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులను అందజేశారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ నాగినేని నర్శమ్మ,నేతలు నాగినేని వెంకటేశ్వర్లు,గంగవరపు రామారావు,గంగవరపు పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసిన డీఎంహెచ్ఓ



**నెల్లూరు జనవరి 8, ప్రభాతవార్త-వైద్యం** జన్ భాగిధారీ కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశమందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం పెంచలయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాడు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ ఈనెల 19న విజయవాడలో జరిగే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణను పురస్కరించుకుని 8వ తారీఖు నుంచి 19తారీఖు వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని, అందులో భాగంగా ఈనెల 10న వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరాలు నెల్లూరు దర్గామిట్టలోని ఎన్‌జిఓ హోమ్, ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, కందుకూరు, కావలి ఏరియా ఆసుపత్రులలో నిర్వహిస్తున్నామన్నారు. రక్తదాతలు విరివిగా ఈ శిబిరాల్లో పాల్గొని రక్తదానం చేయాలని విజ్ఞప్తిచేశాడు. నిర్ధేశించిన వయసు గల ప్రతిపౌరుడు, మహిళకు కూడా ఓటు హక్కు కల్పించుటలో విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్‌వలి, ఏపీఎన్‌జీఓ అధ్యక్షుడు పెంచలరావు, డాక్టర్ ప్రమోద్, డాక్టర్ సునీల్, కె కనకరత్నం, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళులు



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు ఈ నెల 19వ తేదిన విజయవాడలో సామాజిక న్యాయ ప్రతీకగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ , జన్ భాగీధరీ కార్యక్రమంలో భాగంగా సోమవారం కోవూరు వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడు తూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగా బడుగు బలహీన వర్గాలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారన్నారు. ఆ మహనీయుని అడుగు జాడల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతూ గతంలో ఎవరూ చేయని విధంగా ఆ మహనీయుని 125 అడుగుల విగ్రహాన్ని ఈ నెల 19వ తేది ఆవిష్కరించేలా చర్యలు తసీఉకుంటున్నారన్నారు. ఆర్థిక శాస్త్రవేత్తగా, సంఘ సంస్కర్తగా భారతదేశపు మొట్టమొదటి న్యాయ శాఖా మంత్రిగా పనిచేసి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన మహనీయుడు అయనే అన్నారురాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాటిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని , ఆయన రాసిన రాజ్యాంగం ఇతర దేశాలు సైతం స్ఫూర్తిగా తీసుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జడ్పీటీసీ సభ్యులు శ్రీలత, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి , కోవూరు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, ఉపసర్పంచ్ అహ్మద్ బాషా, జలజీవన్ మిషన్ డైరెక్టర్ రాధాకృష్ణ సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మోషా ప్రసాద్,, తహసీల్దార్ పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, పెద్ద సంఖ్యలో అధికారులు ఉన్నారు.

## ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన




**వరికుంటపాడు,జనవరి 8,ప్రభాతవార్త** : ఎన్నికల్లో ఈవీఎం ల ద్వారా ఓటు వేసే విధానం పై ఓటర్ల అందరూ అవగాహన కలిగివుండాలని ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు శనివారం అవగాహన కల్పించారు.స్థానిక ఉన్నత పాఠశాలలో ఉన్న 88,89 పోలింగు కేంద్రాలలో ఓటర్ల కు ఈవీఎంలు,వీవీ ప్యాట్ లపై అవగాహన కల్పించి,నేరుగా ఓటర్లతోనే బటన్ నొక్కించి,ఓటు వేసే విధానాన్ని వివరించారు.ఈ కారక్రమములో ఈవీఎంల ప్రత్యేకాధికారి కలిగిరి ఇరిగేషన్ ఏఈ శ్రీనాధ్‌రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర భద్రయ్య, బీఎల్వోలు సుధీర్‌బాబు,షంషీర్,భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయస్తాన విచారణలో వున్న భూమిపై ఉన్నతాదికారుల జోక్యం తగదు



**జలదంకి,జనవరి8,ప్రభాతవార్త**:రిజిస్టర్ డాక్యుమెంటుద్వారా కొనుగో లుచేసి ,అనుభవం లో వుండి,ఎవరో ఏహక్కులేనివారు వచ్చి అన్యాయంగ మాది అని అడ్డంతిరిగి అడ్డగోలుగ బెదిరింపులకు పాల్పడుతుంటే న్యాయం కోరుతూ కోర్టును ఆశ్రయించాను,ప్రస్తుతం న్యాయస్తాన విచారణలో వున్న భూమి విషయమై జిల్లా ఉన్నతాదికారులు జోక్యం చేసుకొంటు స్వాదీనపరచమంటు వత్తిడులు తెస్తున్నారు.విచారించి న్యాయం చేయాలని పూనూరు వెంకటపద్మావతి వేడుకుంది.ఈమేరకు సోమవారం జలదంకి తహసిల్‌దార్ కార్యాలయానికి విచ్చేసి డిప్యూటి తహసిల్‌దార్ భరత్‌కు అర్జిసమర్పించి విన్నవించింది.జలదంకిగ్రామ సర్వేనంబర్ 1114బై3బిలో 1.36సెంట్ల మాగాణి భూమిని 2013లో రిజిస్టర్ డాక్యు మెంటుద్వారా కొంగాల పద్దయ్య వారసులవద్ద కొనుగోలు చేశానని తెలిపింది.దానికి సంబందించి వన్‌బి,అడంగల్,పట్టాదార్ పాసుపుస్తకం కలిగి అనుభవంలో వున్నానని చెప్పింది.అయితే 2016లో కావలి మండలానికి చెందిన మద్దూ రుపాడు వాసి చీకుర్తి వెంకట్‌రావు అనేవ్యక్తి తన భూమివద్దకు వచ్చి ఈభూమి తనదంటు ఏవోకారణాలు చెప్పి స్వాదీనపరచమని బెదిరింపులకు దిగాడని తెలిపింది.అనంతరం తాను కోర్టును ఆశ్ర యించానని వివ రించింది.ప్రస్తుతం కోర్టు విచారణలో వున్న సమయంలో జిల్లా జాయింట్ కలెక్టర్,కావలి ఆర్.డి.ఒ,తహసిల్ దార్‌లు ఎలాంటి నోటీసులు జారీచేయకుండ,నోటీసులుకూడా ఇవ్వకుండా ఆభూమిని చీకుర్తి వెంకట్‌రావుకు స్వాదీనం చేయమని వత్తిడి తెస్తున్నారని వాపోయింది అలా చేయని పక్షంలో రికార్డులనుంచి నాపేరును మార్పుచేస్తామని కూడా అంటున్నారని విచారం వ్యక్తంచేసింది.ఇది ఎంతవరకు సబబని ప్రశ్నించింది.ఒక మహిళ అనికూడా చూడకుండ తనను ఇలా ఇబ్బందులకు గురిచేసి మానసికంగ కృంగదీస్తున్నారని ఆవేదన వ్యక్తంచేసింది.తానున్యాయస్తానంమీద అత్యంత గౌరవం కలిగి వారు ఇచ్చే ఉత్తర్వులకు లోబడి మసలు కుంటానని డి.టికి స్పష్టంచేసింది.అంతవరకు ఉన్నతాదికారులు వేచివుండి తనను ఇబ్బందులకు గురిచే యవద్దని వేడుకొంది.విచారించి న్యాయం చేయాలని కోరింది.స్పందించిన డిప్యూటీ తహసిల్‌దార్ ఈసమస్య విచారణలో వుందని తగువిదంగ చర్యలు గైకొంటామని తెలియజేశాడు.

## నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలల్లో ఊహించని అభివృద్ధి



**కోవూరు, జనవరి 8ప్రభాతవార్త** : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు పథకం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చివేశారని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి కొనియాడారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో సోమవారం జిల్లా పరిషత్ ద్వారా వచ్చిన విజయదీపికలను 10వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయదీపికలో విద్యార్థులకు ఉపయోగపడే ఎన్నో ముఖ్యమైన విషయాలు ఉన్నాయని, వీటిని పూర్తిగా ఆకళింపు చేసుకుని ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ఈ పాఠశాల విద్యార్థులు కోవూరు నియోజకవర్గస్థాయిలో ఫలితాల్లో ముందంజలో ఉన్నారని, రానున్న పరీక్షల్లో జిల్లా , రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం అవసరమని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియంలో ప్రథమ స్థానం సాధించిన ప్రతి విద్యార్థికి రూ. 50 వేలు చొప్పున తమ ట్రస్టు ద్వారా ప్రోత్సాహక బహుమతిని అందజేస్తామని ప్రకటించారు. ఎంతమంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినా ప్రతి ఒక్కరికీ రూ. 50 వేలు ఇస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ పాఠశాల రానున్న రోజుల్లో జిల్లాకే కాక, రాష్ట్రానికే ఆదర్శం కావాలని , ఈ దిశగా కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి జూన్ నెలలో రిటైర్ అవుతున్నారని, ఆఖరి నెల జీతం మొత్తాన్ని ఈ పాఠశాల అభివృద్ధికి అందించేలా చర్యలు తీసుకోవడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, శివకుమార్‌రెడ్డిలు పలు సూచనలు చేశారు. అనంతరం విజయదీపికలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## పందుల్ని కట్టడి చేయకపోతే క్రిమినల్ కేసులు బనాయిస్తాం

**బిట్రగుంట, జనవరి 8 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట మేజర్ పంచాయతీలో పందుల పెంపకందార్లు తమ పందుల్ని విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాలలో తిరగకుండా కట్టడి చేయకపోతే వారిపై క్రిమినల్ కేసులు బనాయిస్తామని గ్రామ సర్పంచ్ గండూరు మంజుల, పంచాయతీ కార్యదర్శి ఎస్.కె.మహబూబ్‌బాషాలు హెచ్చరించారు. విశ్వనాధరావుపేటలో ఆదివారం రాత్రి 75 ఏళ్ళ వృద్ధ మహిళపై పంది విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన నేపథ్యంలో ఆ ఘటనపై వారు స్పందించారు. ఇప్పటికే పందుల పెంపకందార్లకు మూడు దఫాలు నోటీసులు జారీ చేసి హెచ్చరించడం జరిగిందని ఇకపై ఉపేక్షించబోమని వారు తెలిపారు.

## ఆర్‌బీకేలు కాదు.. రైతు భక్షక కేంద్రాలు



**కోవూరు, జనవరి 8ప్రభాతవార్త :** రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అది చేస్తుంది.. ఇది చేస్తుంది అని ఊకదంపుడు ఉపన్యాసాలే తప్ప వాస్తవ రూపంలో రైతులకు ఒరిగిందేమీ లేదని టీడీపీ కోవూరు ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ జమ్మిపాలెం గ్రామంలో ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో రైతులు పూర్తిగా ఇబ్బందులుకు గురయ్యారన్నారు. గిట్టుబాటు ధర లేక ప్రకృతి అనుకూలించక అయిన కాడికి పండిన పంటను అమ్ముకునే దుస్థితికి రైతాంగం ఉందన్నారు. ప్రస్తుత సీజన్‌లో యూరియా కొరత కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా అటు మంత్రిగానీ, ఇటు శాసనసభ్యులు గానీ స్పందించిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో యువత పూర్తిగా నిర్వీర్యం అయిపో యిం దన్నారు. ప్రచార ఆర్భాటం తప్ప బీఎస్సీ లేదు, గ్రూపు పరీక్షలు లేవు, జాబ్ క్యాలెండర్ లేదని యద్దేవా చేశారు. వైజాగ్‌లో ఇటీవల నిర్వహించిన సమ్మిట్‌లో 20 లక్షల కోట్ల మేర పరిశ్రమలకు ఒప్పందాలు చేసుకున్నామని ప్రభుత్వం చెబుతున్నా ఇప్పటికీ ఒక్క ప్రాజెక్టు కూడా లేదన్నారు. ఉద్యోగాలు వస్తాయని ఆశగా చూసిన యువత పూర్తిగా నీరస పడిపోయారన్నారు. శిలాఫలకాలు వేయడమే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు లేదు.. పోలవరం పూర్తి కాలేదు. అసలు ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి నమ్మకమే లేదన్నారు. పిచ్చోడి చేతిలో రాయిలాగా ఈ ముఖ్యమంత్రి పాలన రాష్ట్రంలో కొనసాగుతుండ న్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా దార్ల శ్రీధర్ ఆధ్వర్యంలో 50 మంది యువత దినేష్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ ఎంపీపీలు వెంకటరమణమ్మ, శ్రీకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్యామ్ సుందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్, సీనియర్ పార్టీ నాయకులు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, దయాకర్, హరి, దాసరి మురళి, పెంచలయ్య, దయాకర్, గోపాల్, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సాంకేతిక అంశాలపై విద్యార్థులు చొరవ చూపాలి



**కోవూరు, జనవరి 8ప్రభాతవార్త :** రొబోటిక్స్ , ఆటోమేషన్ వంటి సాంకేతిక అంశాలు ప్రస్తుతం ప్రాచుర్యంలో ఉన్నాయని, ఇటువంటి వాటిపై ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పులివెందుల జేఎన్‌టీయూ విభాగాధిపతి ప్రొఫెసర్ వి. వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఐఎస్‌టీఈ సౌజన్యంతో కళాశాల ఈఈఈ , మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో రీసెంట్ ట్రెండ్స్ ఇన్ రోబోటిక్స్ అండ్ ఆటోమెషీన్ అనే అంశంపై అధ్యాపకుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ రోబోటిక్స్ అండ్ ఆటోమెషీన్ రానున్న భవిష్యత్తులో వివిధ ఇంజనీరింగ్ పరిశ్రమల్లో కీలకపాత్ర పోషించనున్నాయన్నారు. అధ్యాపకులు ఈ రెండు అంశాల బోధనలో మరింత నైపుణ్యం సాధించాలని, దీంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు మెరుగు పరచుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల అధ్యాపకులలలో బోధన నైపుణ్యాన్ని పెంపొందించి గుణాత్మకమైన సాంకేతిక విజ్ఞానాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈఈ, మెకానికల్ విభాగాధిపతులు డాక్టర్ టి. రవికుమార్, డాక్టర్ టి. కుమార్‌బాబు, వివిధ కళాశాలల నుంచి 50 మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న భారీ ర్యాలీ



కోవూరు, జనవరి 8ప్రభాతవార్త : కోవూరు మండలంలో సోమవారం జన్ భాగీధరి కార్యక్రమంలో భాగంగా కోవూరు మండల వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీ ప్రతి ఒక్కరినీ ఎంతగానో ఆకట్టుకుంది. స్థానిక వైసీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా ఇనమడుగు సెంటర్, పడుగుపాడు, ఇనమడుగు, లేగుంటపాడు, వేగూరు, మోడేగుంట వరకు నినాదాలు చేస్తూ సాగింది. ఈ ర్యాలీల రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డికోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జడ్పీటీసీ సభ్యులు శ్రీలత, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, కోవూరు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్ డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి,, ఉప సర్పంచ్ మోషా,ఉపసర్పంచ్ అహ్మద్ బాషా, జలజీవన్ మిషన్ డైరెక్టర్ రాధాకృష్ణ అత్తిపల్లి అనూప్‌రెడ్డి, సాయియశ్వంత్‌రెడ్డి, చిరంజీవి, అంజన్‌రావు, రవికుమార్, విజయకుమాం ్, పెద్దసంఖ్యలో నాయకులు ఉన్నారు.

## ఏపీఈఎంఓఏ క్యాలెండర్ ఆవిష్కరించిన డీఎంహెచ్ఓ



నెల్లూరు జనవరి 8, ప్రభాతవార్త-వైద్యం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ హెల్త్ ఎడ్యుకేషన్, మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ని జిల్లా వైద్య ఆరోగ్యాశాధికారి డాక్టర్ ఎం పెంచలయ్య ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ ఏపీహెచ్ఈ,మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ని విడుదల చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య సేవలు పొందేలా ప్రజలను చైతన్యపరిచేందుకు మీడియా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యుడు డెమో బి శ్రీనివాసరావు, డిప్యూటీ డెమో కె కనకరత్నం, డాక్టర్ రమేష్, డాక్టర్ ప్రమోద్, ఎపిడిమియాలజిస్ట్, డాక్టర్ కె రమేష్, పెంచలరావు, ఏపీఎన్‌జీఓ కిషోర్‌కుమార్, రామక్రిష్ణ, కుమారిషైనీ, బాలాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్టు ఎంపిక

**కావలి రూరల్, జనవరి 8 ప్రబాతవార్త** ఉమ్మడి నెల్లూరు జిల్లా జూనియర్ బాలబాలికల కబడ్డీ జుట్టు ఎంపికలు ఈ నెల 10వ తేది సాయంత్రం 3 గంటలకు కావలి పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు నెల్లూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్, అధ్యక్షులు గద్దె వెంకటేశ్వర్లు, కార్యదర్శి వాయిల శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి రామిశెట్టి కృష్ణమూర్తిలు తెలియజేశారు. ఎంపికలకు హాజరయ్యేవారు 2004 ఫిబ్రవరి 4వ తేది తర్వాత జన్మించి వుండాలని తెలిపారు. బాలురు 70 కేజిలు, బాలికలు 65 కేజిల లోపు బరువు కలిగి వుండాలని తెలిపారు. ఎంపికలకు వచ్చే వారు తమ వెంట ఆధార్‌కార్డు, 10 వ తరగతి ఒరిజనల్ సర్టిఫికేట్ తీసుకురావాలని కోరారు. ఎంపికైన జట్టు జనవరి 20వ తేది నుండి 23వ తేది వరకు జరిగే కబడ్డీ పోటీలలో పాల్గొనాలన్నారు. వివరాలకు 9440503548, 9298950860 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

## గౌరవరం సర్పంచ్ రాధిక కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి రూరల్, జనవరి 8 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం గౌరవరం సర్పంచ్ దేవరపల్లి రాధిక మామ దేవరపల్లి చినకొండయ్య ఇటీవల మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వారి నివాసానికి సోమవారం వెళ్లి దేవరపల్లి చినకొండయ్య కుమారుడు మహేంద్రను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ చేసిన ఎంపీ ఆదాల



**నెల్లూరు సిటీ, జనవరి 8, ప్రభాతవార్త** ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రతి ఒక్కరూ మంచి మనస్సుతో ఆదరించాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి కోరారు. నెల్లూరు నగరంలోని కస్తూరిభా కళాక్షేత్రంలో నెల్లూరు నగపాలక సంస్థ ఆధ్వర్యంలో పింఛన్ల పెంపు ఉత్సవాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పింఛన్ లబ్దిదారులను ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాటను మర్చిపోకుండా నెరవేర్చిన వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలో..? ప్రజలను మోసం చేసే చంద్రబాబునాయుడు కావాలో..? ప్రజలే ఆలోచించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సూచించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మంచి చేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ప్రజలు మంచి మనస్సుతో ఆదరించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి కోరారు. అనంతరం అర్హులైన లబ్దిదారులకు రూ.3వేలు పింఛను ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నగర కమీషనర్ వికాస్ మర్మత్‌తో కలిసి పంపిణీ చేయడం జరిగింది. పెన్షన్ పెంపు ఉత్సవాలలో పాల్గొన్న కమీషనర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ భారతదేశంలో అత్యధిక మెత్తంలో పింఛన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం అంధ్రప్రదేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మూలే విజయభాస్కర్‌రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, బొబ్బల శ్రీనివాస్ యాదవ్, మొయిల్లా గౌరీ, ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రయోగశాలలో ట్రైనీ కలెక్టర్



**కోవూరు, జనవరి 8ప్రభాతవార్త** : కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న కోవూరు నియోజకవర్గంకు సంబంధించిన ప్రయోగశాలలో చేపడుతున్న పలు పరీక్షలను సోమవారం ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ నిశితంగా పరిశీలించారు. కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన పాడి రైతులకు, పాడి పశువులకు సంబంధించిన పరీక్షలను ఉచితంగా చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ అధికారులు ఆమెకు వివరించారు. ఇవే పరీక్షలను బయట ప్రయోగశాలలో చేయించుకోవాలంటే రైతు వేల రూపాయలు చెల్లించాల్సి వస్తుందని, కానీ ఈ ప్రయోగశాలలో రైతులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని అధికారులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె ప్రయోగశాలలో చేపడుతున్న వివిధ రకాల పరీక్షలను నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు, డీఎల్‌డీఏ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సోమయ్య, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టర్ కృష్ణమౌర్య, డాక్టర్ యశోద, వీఏఏ సజ్జాద్, ల్యాబ్ టెక్నీషియన్లు ఉన్నారు.

## మెడికవర్‌లో ఊపిరితిత్తుల వ్యాధికి అరుదైన చికిత్స



**నెల్లూరు జనవరి 8, ప్రభాతవార్త– వైద్యం** తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న ఓ మహిళకు త మ ఆసుపత్రిలో అరుదైన చికిత్స చేసి ప్రాణాలను కాపాడామని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇం టర్ వెన్షల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ కాటంరెడ్డి కౌషిక్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి న వివరాలను సోమ వారం నగరంలోని ఆ ఆసుపత్రిలో జరిగిన విలేఖరుల సమావేశంలో రోగితో కలిసి వివరించారు. తిరుపతికి చెందిన 34ఏళ్ళ రమాదేవి అనే మహిళ తీవ్రమైన ఆయాసం, దగ్గు, బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలతో వారం క్రితం మెడికవర్ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిందన్నారు. తాము అన్నిపరీక్షలు చేయగా ఊపిరి తిత్తులకి పోయే నాళంలో గడ్డ ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇలాంటి జబ్బులకు మెట్రోపాలిటన్ నగరాల్లో మాత్రమే వైద్యం చేస్తున్నారన్నారు. అయినప్పటికి తాము ఛాలెంజ్‌గా తీసుకుని బ్రోంకోస్కోపిక్ క్రయో ఊపిరి తిత్తుల భయాప్సీ–ట్యూమర్ డిబాల్కింగ్ అనే ఆధునిక వైద్యాన్ని ఎండోస్కోపి ద్వారానే చేశామన్నారు. నెల్లూరులో మొట్టమొదటసారిగా ఇలాంటి అరుదైన వైద్యం చేశామని తెలిపారు. రోగి పూర్తి ఆరోగ్యంగా ఉన్నారన్నారు. తమ ఆసుపత్రిలో ఉన్న ఆధునిక క్యాథిల్యాబ్, ఇతర అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నం దువల్లనే ఇలాంటి అరుదైన చికిత్స చెయ్యగలిగామన్నారు.

## చదువుకుంటేనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు



**ముత్తుకూరు, జనవరి8, ప్రభాతవార్త** పిల్లలకు చిన్నతనం నుండి కష్టపడి చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సర్పంచ్ ఆలపాక సీనయ్య అన్నారు.సోమవారం మండలంలోని పంటపాలెం పంచాయతీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పిల్లలు వేసిన రంగవల్లులను పరిశీలించి గెలుపొందిన పిల్లలకు బహుమతులు ఆయన చేతులమీదుగా అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు నూతనంగా ఇంగ్లీష్ మీడియం తీసుకునిరావడం జరిగిందని,పురాతన పాఠశాలలను నాడు–నేడుకింద అభివృద్ధి చేసి పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించారన్నా రు.పిల్లలకు పుస్తకాలు,యూనిఫామ్,ట్యాబ్‌లు అందజేయడం జరుగుతుందన్నారు.కొన్నిరోజుల క్రితం పాఠశాలకు పరిశ్రమల సహకారం కూడా మరువలేనిదన్నారు.ట్రిబుల్‌ఎఫ్ ఇండస్ట్రి లిమిటెడ్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా సిఎస్ఆర్ నిధులతో పాఠశాలకు రెండు కంప్యూటర్లు అందజేసారని ఆయన తెలిపారు.అలాగే జెమిని ఆయిల్ ఫ్యాక్టరీ ద్వారా త్వరలోనే స్కూల్ ప్రాంగణంలో ఉన్న అధనపు భవన నిర్మాణాలను జరుగుతాయన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని ఆయన కోరారు.సంక్రాంతి పండుగను అందరూసంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు పి.కృష్ణమోహన్,కె.లూసీకుమారి, ఆర్.పెంచల య్య,ఎమ్.ప్రసాద్,ఎన్.సరళమ్మ,ఆర్.కుసుమకుమారి,కె.శైలజాకుమారి,బి.మెరీనా తదితరులు పాల్గొన్నారు.

## కుల్లూరు బంగారు చోరి కేసును చేదించిన పోలీసులు



**కలువాయి జనవరి 19 ప్రభాతవార్త** మండలంలోని కుల్లూరు గ్రామంలో పెంచలయ్య అనే వ్యక్తి ఇంట్లో జరిగిన చోరిని ఎట్టికేలకు పోలీసులు చేదించారు. డిసెంబర్ 31 న కుల్లూరులో జరిగిన చోరిలో ముగ్గురు ముద్దాల్ని అరెస్టు చేసి పది సవర్ల బంగారు స్వాధీన పరచుకున్నట్లు రాపూరు సిఐ సుబ్రమణ్యం తెలిపారు.ఈ సందర్భంగా స్దానిక పోలీస్‌స్టేషన్ నందు ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో సిఐ సుబ్రమణ్యం మాట్లాడుతు గ్రామానికి చెందిన పెంచలయ్య ఉద్యోగం నిమిత్తం హైదరాబాద్‌లో నివాసం ఉండగా ఇటీవల కొద్ది రోజుల క్రితం తన కుమార్తె కాన్పుకోసం కుల్లూరు గ్రామానికి వచ్చి తిరిగి మరలా హైదరాబాద్‌కు వెళ్లారని సిఐ పేర్కున్నారు.కుల్లూరులోని తన ఇంటికి తాళాలు పగలగొట్టి ఉండగా ఆ ప్రాంతం వారు చూసి పెంచలయ్యకు సమాచారం ఇచ్చారని అన్నారు.వెంటనే ఆయన గ్రామానికి వచ్చి పోలీసులకు పిర్యాదు చేశారని అన్నారు. సంఘటన జరిగిన రోజు నుండి కలువాయి ఎస్ఐ అయ్యప్ప ప్రత్యేకంగా సిబ్బందితో నిఘా వుంచారని అన్నారు.ఆదివారం సాయింత్రం దుండుగులు కుల్లూరు బస్టాండ్ నుండి పారిపోతున్నారన్న సమాచారం తెలుసుకున్న ఎస్ఐ అయ్యప్ప సిబ్బందితో వారిని పట్టుకున్నారని అన్నారు.ఈ క్రమంలో వారిని విచారించగా దొంగతనానికి పాలుపడినట్లు ఒప్పుకున్నారని అన్నారు. దొంగిలించబడిన వస్తువులలో రెండు చైన్లు,ఒక నక్లిస్, ఐదు ఉంగరాలు ,తాళిబొట్టుతో సహా పది సవర్లకు పైగా పోలీసులు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సిఐతోపాటు,ఎస్ఐ అయ్యప్ప, సిబ్బంది ఉన్నారు.

## వెరి..వెరి... సారీ సోమిరెడ్డి.... కాకాణి



**పొదలకూరు జనవరి 8 ప్రభాతవార్త** సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి వెరి...వెరి... సారీ..సారి అంటు రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి ప్రకటన చేశారు. ఇది నాకు బాధాకరంగానే వుందని అన్నారు. ఆరోసారి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిక ఓడిపోనున్నారని సోమిరెడ్డి రికార్డులు సోమిరెడ్డె తిరిగి రాసుకుంటున్నారని ఇది ఎక్కడా జరగని అరుదైన రికార్డు అని అధి ఒక్క సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికే దక్కిందని కాకాణి గోవర్దన్‌రెడ్డి పేర్కున్నారు.పొదలకూరులోని పలు కార్యక్రమాలలో పాల్గోనేందుకు విచ్చేసిన ఆయన స్దానిక తహసిల్దారు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతు నాతో పోటీకి దిగి అన్నిటి ఓడిపోయాడని చివరకు నా తండ్రి కాకాణి రమణారెడ్డి విగ్రహం ఏర్పాటు విషయంలో కోర్టుకు వెళ్లి ఆపాలని ప్రయత్నించాడని చుక్కెదురు అవడంతో శబ్దం లేకుండా నిశబ్దంగా ఉన్నాడని ఆయన విమర్శించారు. గెలవలేని విషయం తెలియని సోమిరెడ్డి ఎందుకో తాపత్రేయపడుతున్నాడని శూన్యమని పాపం సోమిరెడ్డి అని పిస్తుందని అందేకే వెరి...వెరి... సారీ మల్లి సర్వేపల్లిలో సోమిరెడ్డిని ఓడించి బారీ మెజార్టీతో గెలుపు బావుటా ఎగురవేస్తామని రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి పేర్కున్నారు.ఆయనతోపాటు వ్యవసాయాధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు.

## డిమాండ్లు పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్మికులు బిక్షాటన



**కావలి, జనవరి 8 ప్రభాతవార్త** మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కావలిలో సోమవారం మున్సిపల్ కార్మికులు నిరసన నినాదాల ప్రదర్శనతో కూడిన బిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, పోలయ్య, యూనియన్ నాయకులు తురక శీనయ్య, బిడదల మహేష్, ఒంగోలు రమేష్, ఆనందరావు, బాబు, మహిళా నాయకులు జ్యోతి, రాజేశ్వరి, అనిత, నారాయణమ్మ, సుకన్య తదితరులు పాల్గొని మాట్లాడారు. సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె 14 రోజులు కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్లు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని దుయ్యబట్టారు. తక్కువ జీతాలతో ఇంటి అద్దెలు, పెరిగిన ధరలతో చాలిచాలకపోవడంతో అప్పులతో బతుకుతున్నామన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన పర్మినెంట్ హామీ ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. పనికి తగిన జీతాలు ఇవ్వడం లేదన్నారు. పనిభారం పెంచిం దన్నా రు. తమ డిమాండ్లు నెరవేరే దాకా పోరాటం సాగిస్తామని తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## పొదుపు మహిళలు అన్నిరంగాలలో ముందుండాలి



**కలిగిరి,జనవరి08, ప్రభాతవార్త:** ఒకనాడు అట్టడుగున్న ఉన్న పొదుపు మహిలలు ఈనాడు బ్యాంక్ లింకే జీల ద్వారా లక్షలా దిరూపాయలు పొందుతూ అన్నిరండాలలో ముందున్నారని వైసిపి ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కలిగిరిలో కొత్తపించన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా రాజగోపాల్‌రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగతంలో తెలుగుదేశంపార్టీ ఇచ్చే 200లు రూపాయలకోసం వృద్దులు, వికలాంగులు, వితంతువులు ఎదురు చూసేవారన్నారు.పించన్ పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నా ఆగ్రామంలో ఎవరైనా చనితేతప్ప పించన్ వచ్చేది కాదన్నారు. దానికోసంకూడాజన్మబూమి కమిటీలు సిపారస్‌చేస్తేతప్ప పించన్ బాగ్యంలేదన్నారు. అదే జగనన్న ప్రభుత్వంలో అడిగేదే తడవుగా అన్నివర్గాలకూ అర్హత ఉంటే తలుపుతట్టి వాలెటీర్లు1వతేదీ పించన్ ఇస్తున్నారంటే అది జగనన్న పాలన అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇతరుల ప్రలోబాలను నమ్మవద్దన్నారు. మంచిచేసే జగనన్నను మరలాగెలుపించుకుందాం. సంక్షేమ ఫలాలుసాదించుకుందా మన్నా రు. ఉదయగిరినియోజకవర్గంలో వానలు పడనందున సాగునీరు లేదన్నారు. అందుకోసమే ప్రభుత్వాన్నిఒప్పించడం జరిగిందని త్వరలోకావలికాలువ, సోమశిల ఉత్తరకాల్వకు నీరు రాబోతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాలూరి మాల్యాద్రిరెడ్డి యంపిడిఓ, సంఘబందాల ఎసి వి. మదుసూదన్‌రావు, ఎపియం సుజాత, సిసిలు లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా శాంతికుమారి



**ఉదయగిరి,జనవరి8,ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సతీమణి శ్రీమతి శాంతికుమారి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శిగా నియమించడంపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీమతి శాంతికుమారి మాట్లాడుతూ నాపై నమ్మకముంచి పార్టీ పదవి అప్పగించడం పట్ల సం తోషంగా ఉందని తెలిపారు.తెలుగుదేశంపార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని 2024లో జరిగే ఎన్నికల్లో చంద్ర బాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని ఆమె తెలిపారు.తెలుగుదేశంపార్టీ యొక్క విధివిధానాలను జాతీయ నాయకులు చంద్రబాబునాయుడు సూచనలను,వారి ఆదేశాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లే విధంగా కార్యచరణ రూపొందించి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్,రాష్ట్ర అధ్యక్షులు కె.అచ్చంనాయుడు ఆదేశాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ముఖ్యంగా మహిళలను చైతన్య పరిచే విధంగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల ద్వారా విధులునిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి నాయకులు,కార్యకర్తలు,మహిళలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## బుచ్చిలో టిడిపి యువత మోటార్‌బైకుల ర్యాలీ



**బుచ్చి జనవరి 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెంలో టిడిపి యువత ఆధ్వర్యంలో ఘనంగా మోటార్ బైకు ర్యాలీ నిర్వహిం చారు.యువనేత కిషోర్ జన్మదిన వేడుకలను కూడా ఈకార్యక్రమంలో వారు నిర్వహిం చారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఎంవి శేషయ్య మాట్లాడుతు టిడిపిలో యువత కీలకమని అన్నారు.రాష్ట్రంలో నారాలోకేష్,నియోజకవర్గంలో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి యువకులుగా ముందుకు వెళుతున్నారని అదే క్రమంలో బుచ్చిలో కూడా యువత ముందంజలో ఉందని అన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తల హరికృష్ణా,బండ్ల కొండయ్య, పలువురు యువత పెద్దఎత్తున పాల్గోన్నారు.

## నలంద ఈటెక్నో స్కూలులో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**కావలి, జనవరి 8 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని నలంద ఈటెక్నో పాంశాలలో ముందస్తు సంక్రాంతి సంబ రాలు సోమవారం ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో పొంగళ్ళు పెట్టి విద్యార్థులకు భోగి పండ్లు పోసి దీవిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఫరిదాబేగం మాట్లాడారు. సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియ జేశారు. ఉద్యోగాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్లిన వారు సంక్రాంతికి సొంత గ్రామాలకు వస్తారన్నారు. అప్పుడు ఆ ప్రాంతాలు సందడిగా మారుతాయన్నారు. సంక్రాంతికి ప్రతి ఇంట్లో పిండి వంటలు చేసుకొని తమ ఆత్మీయులకు అందజేస్తారన్నారు. గ్రామాల్లో కోలాటాలు, గొబ్బెమ్మలు, హరిదాసు గీతాలు, గంగిరెద్దులలాంటి కళారూపాలు కనిపిస్తాయన్నారు. ఈ పండుగను మూడో రోజులు ఆనందంగా జరుపుకుంటారన్నారు. అనంతరం విద్యార్థుల సాంసక్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నలంద విద్యాసంస్థల చైర్మన్ యం.డి.మజహార్, డైరెక్టర్లు వసీమ్,ఫహీమ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాత్సల్య జనహిత ఫౌండేషన్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు వితరణ



**నెల్లూరు టౌన్, జనవరి 8, ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం నంద నవరంలోని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యా యులు సంయుక్తంగా నెల్లూరు నగరంలోని జనహిత వాత్సల్య ఫౌండేషన్‌కు కొంత మొత్తం నగదు విరాళం ఇచ్చి ఆదర్శంగా నిలిచారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనుమతితో విద్యార్థినీ, విద్యార్థులు సోమవారం నెల్లూరులోని వాత్సల్య జనహిత ఫౌం డేషన్‌లోని అనాద పిల్లలను కలవడానికి వచ్చారు. విద్యార్థులు తమ పాకెట్‌లోని కొంత నగదు దాచిపెట్టి ఆ మొత్తాన్ని అనాథ పిల్లల కోసం విరాళంగా అందజేశారు. స్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయిని కళావాణి ప్రోత్సా హంతో డాక్టర్ అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు మంచి నేర్చుకొని అనాధ పిల్లలకు సహాయం చేయడానికి రావడం పలువురిచే మందులను పొందారు. ఇందులో భాగంగా కొంత మంది విద్యార్థుల కొంత ఎక్కువ డబ్బు దాచిపెట్టి ఫౌండేషన్ నిర్వాహకులకు అందజేశారు. వారిలో వెన్నపూస చరణ్య–2200, పి.భారతి–1150, కే.సంజన లాస్య–1100, మిగిలినవి అందరూ కలిపి 13000 రూపాయలను విద్యార్థుల తరుపున వాసల్య జనహిత ఫౌండేషన్ నిర్వాహకులకు విద్యార్థులు విరాళంగా అందజేశారు. అలాగే హిందీ ఉపాధ్యాయులు ఏ.సుబ్రహ్మణ్యం 1000 రూపాయలు, మరికొంత నగదును గణిత ఉపాధ్యాయులు నరస శ్రీనివాస్, కళావాణి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమం ద్వాఅ పిల్లల్లో నైతిక విలువలు పెరిగి ఇతరులకు సహాయం చేసే విధంగా ఉండాలని వారు ఆదర్శవంతంగా జీవితంలో ఎదిగి పలువురికి మార్గదర్శకంగా ఉండాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహం అందించడం హర్షదాయకం.

## ఉజ్వల స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**మనుబోలు,జనవరి 8,ప్రభాతవార్త :** మండంలోని పిడూరుపాళెం ఉజ్వల స్కూల్లో సోమవారం ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా భోగి మంటలు వేయటం ,పిల్లలకు ముగ్గుల పోటీలు నిర్వహిం చా రు. కరస్పాడెంట్ వాసురెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు పం పిణీ చేశారు.ఈ కార్యక్రమములో ప్రిన్సిపల్ చైతన్యయాదవ్,టీచర్లు తేజావతి,శిరిషా,కల్పన,శీనమ్మ,అమల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల్ని ఇకనైనా పరిష్కరించాలి



**కావలి, జనవరి 8 ప్రభాతవార్త** మున్సిపల్ కార్మికుల సమస్యల్ని ఇప్పటికైనా పరిష్కరించాలని ఎఐటియుసి, సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. కావలి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఎఐటియుసి ఆధ్వర్యంలో చేపట్టిన మున్సిపల్ కార్మికుల సమ్మె సోమవారం నాటికి 6వ రోజుకు చేరింది. ఈ సమ్మె శిబిరంలో మున్సిపల్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు మల్లి అంకయ్య, జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, వ్యవసాయ కార్మిక సంఘం నేత బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ నేత దర్గాబాబు, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఆదినారాయణ, కార్యదర్శి వెంకటేష్, ఎఐటియుసి సహాయ కార్యదర్శి రవి, రాజేష్, అంకయ్య, లక్షమ్మ, ప్రభావతి, లక్ష్మి, శ్రీలక్ష్మి, పద్మ, రమాదేవి, పి.ప్రసాద్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన మొండి వైఖరిని విడనాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. తమ సమ్మె వల్ల ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ముఖ్యమంత్రి తెలుసుకోవాలన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన శిక్షణ తరగతులు



**నెల్లూరు అర్బన్,జనవరి8,ప్రభాతవార్త** డిఆర్డిఏ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం మహిళా శిశు సంక్షేమశాఖలో మిషన్ వాత్సల్య స్కీం తరుపున ఒకరోజుపాటు ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం నెల్లూరు జిల్లా సమ్యాఖ్యలకు డిఆర్డిఎ వాళ్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 37మండలాల నుండి 37మండల అధ్యక్షులు హాజరైయ్యారు.వీరికి బాల్యవివాహం నిషేదిత చట్టం 2006 గురించి జీవో ఎంఎస్ నెంబర్ 31,39,గురించి బాల్యవివాహాలు చేసుకోవడం దాని వలన కలిగే అనర్థాల గురించి భవిష్యతుఇ అవరోధంగా ఉన్నాయని పేర్కొన్నారు.కుటుంబపరిస్థితి బాగలేదని ఆర్థిక ఇబ్బందులు వలన ఇలాంటి వివాహాలను సమాజంలో జరుగుతున్నాయని వాటిని ఎవరూ ప్రోత్సహించ కుండా బాల్య వివాహం నేరం అని దానికి 2సంవత్సరాలు జైలు శిక్ష,లక్ష రూపాయల జరిమానా అని అందరూ తెలుసుకుని మీరు పనిచేసే గ్రామాల్లో అందరి తల్లిదండ్రులకు,పిల్లలకు,తెలియజేసి బాల్యవివాహాలను జరగకుండా చూడాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్‌బాబు వివరించారు డిఆర్డి ఎ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డి.కామిక్షి,చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సమత,సుమలత,ఐసిపిఎస్,సిజెడబ్ల్యూఎస్,సిబ్బంది,మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో ఘనంగా " జన్‌భగీదారి " కార్యక్రమం



**బుచ్చి జనవరి 8 ప్రభాతవార్త** నారాయణపురం పాఠశాలలో గ్రామ ప్రజల భాగస్వామ్యంతో డాక్టర్ చీదిరాల చెన్నయ్య ఆధ్వర్యంలో జన్ భాగీదారి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా చెన్నయ్య మాట్లాడుతు జనవరి 19 వ తేది విజయవాడలోని స్వరాజ్ మైదానంలో 125 అడుగుల భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ సందర్భాన్ని పురస్కరిం చుకొని సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులు, గ్రామప్రజలతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సోషల్ జస్టిస్ అనే థీమ్‌పై నిర్వహించిన వ్యాసరచన,చిత్రలేఖనం,వకృత్వ,క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథులచే బహుమానం అందించారు.అనంతరం తాటిపర్తి నాగమణి (స్వీపర్) పాఠశాలకు కేకును అందచేసి విగ్రహా ఆవిష్కరణ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో టీచర్ కల్పన, యం.గోవర్దన్, అట్ల బాలమస్తాన్, వి.వెంకయ్య, ప్రసాద్, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.